# 22

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో ఆశానిగ్రహము

## (గలతీయులకు 5:22, 23)

ఆత్మ నివసించు గృహము సంతోషమైనది, విజయవంతమైనది. ఆ గృహములోని ప్రజలు ఆత్మ ఫలమును ఫలియింతురు కాబట్టి అది విజయవంతమైన గృహముగా ఉండును. ఈ పాఠముల శ్రేణిలో ఆత్మ ఫలము యొక్క వేరువేరు విధానాలకు గృహమునకు ఏ విధముగా సంబంధము కలదో చూపుచూ మనము పైన చెప్పిన వాస్తవాన్ని ప్రత్యక్ష ప్రమాణంతో రుజువు చేసి చూపించాము. ఈ పాఠము ఆత్మ ఫలముయొక్క తొమ్మిదవ లేదా చివరి లక్షణమైన ఆశానిగ్రహమును గూర్చినదైయున్నది.

### "ఆశానిగ్రహము" యొక్క అర్థము

"ఆశానిగ్రహము" అనగా ఏమి? మొదటిగా, "ఆశానిగ్రహము" కానిదేదో గుర్తించాలి.

**ఆశానిగ్రహము కానిదేది**

క్రైస్తవులముగా ఆశానిగ్రహమును ప్రయోగించుట, మన కోపమును, ఆగ్రహమును, లోపలే దాచియుంచవలెనని కోరుకొనుట లేదు కానీ ప్రతికూలమైన భావాలను అనుకూలంగా వ్యక్తపరచడానికి మార్గమును కూడ కనుగొనాలని కోరుకొనుచున్నది. ఉదాహరణకు, ఆశానిగ్రహము కలిగియుండుట వలన అది మనము కొన్నిసార్లు ముందు ప్రణాళిక లేకుండా ఆకస్మికముగా దేనినైనా చేయకుండా మనలను నిరోధిస్తుంది. *వాస్తవానికి,* ఏదైనా ఆకస్మికముగా చేయాలనే ఆలోచన మనమేదో చేయాల్సి ఉంది కాబట్టి సమయానుసారముగా ఎటువంటి ప్రణాళిక లేకుండా చేస్తున్నామనే ఆలోచనను సూచిస్తుంది. సమయాన్ని ఉపయోగించుటలో ఆశానిగ్రహము కలిగియుండుట మనము మన సమయాన్ని ప్రణాళిక చొప్పున *వెచ్చించాలని* కోరుకొంటుంది, తరువాత ఆశానిగ్రహమును ప్రయోగించుటలో మనము కొన్నిసార్లు అనుకోకుండా మరియు ఆకస్మికముగా చేసేవాటిని కూడ ఆనందించవచ్చు.

**ఆశానిగ్రహమనగానేమి**

అయితే, మనమెట్లు ఆశానిగ్రహము యొక్క స్వభావమును అర్థముచేసుకొనగలము? "ఆశానిగ్రహముగా" తర్జుమా చేయబడిన పదము *enkrateia.* KJVలో "సహనముగా" భాషాంతరము చేయబడింది. ఏదిఏమైనప్పటికి, W. E. Vine యిలా అన్నారు,

> "సహనమనేది" ఆశానిగ్రహము యొక్క ఒక రూపానికి పరిమితమైన విధముగా (త్రాగుడు మానుకొనుట); "ఆశానిగ్రహము" అనేది ఉత్తమమైన భాషాంతరము. దేవునిచే మనుష్యునికి దయచేయబడిన అనేక శక్తులు దుర్వినియోగం చేయబడ్డాయి, వాటిని సరియైన రీతిలో

ఉపయోగించాలంటే దేవునియొక్క, ఆత్మ యొక్క పనిచేస్తూ నిగ్రహ శక్తి కావలసియున్నది. 1 ఈ వాక్యము "ఒకరు తన భావోద్వేగాలను, ఊటవడని, లేదా కోరికలను నిర్భంధించుకొను లేదా నియంత్రించు కొనుటను" సూచించుచున్నది.[2]

పౌలు ఏ విధముగానైతే "ప్రేమను" మొదట ఉంచుటను ముఖ్యంగా ఎంచాడో అదే రీతిగా బహుశ "ఆశానిగ్రహము" ఆ పట్టికలో చివరిలో ఉంచుట కూడ ముఖ్యమని ఎంచాడు. ప్రేమ దాని వెంటనే ఉన్న గుణములను కూడ కలుపుకొనగా; ఆశానిగ్రహము అనేది తక్కిన గుణములను అర్జించుటకైన మూలము. ఉదాహరణకు ఒక క్రైస్తవుడెట్లు మంచిగాను, దయతో, ప్రేమగలిగి, విశ్వాసముగా, సాధువుగా, సహనముతో లేదా దీర్ఘశాంతముతో ఉండగలడు? కేవలము ఆశానిగ్రహము సాధన చేయుట ద్వారా మాత్రమే! మన యొక్క సాధారణమైన సహజమైన, శారీరక ప్రవృత్తి ఏమనగా అసహనముగా, దయలేకుండా, పగను పెంచుకొనుచు, ప్రతీకారము చేయుచు, కామావేశము కలిగియుండుట. కేవలము ఆశానిగ్రహమును అభివృద్ధి చేసుకొనుట ద్వారా మాత్రమే మనము ప్రాపంచిక అలవాట్లకు "కాదు" అని చెప్పగలగి, ఆత్మీయ గుణలక్షణములకు "అవును" అని చెప్పగలము.

## ఆశానిగ్రహము యొక్క అవశ్యకత

క్రైస్తవులు ఆశానిగ్రహము కలిగియుండాలనే ప్రాముఖ్యత ప్రపంచము ఆశానిగ్రహమును కలిగి ఉండకపోవుటకు సాక్ష్యము. క్రైస్తవులనబడుటకు అదే ఆధారము. క్రైస్తవులైన వారు ఆశానిగ్రహమును మరియు స్వయం - ఉపేక్షించుకొనుటను ప్రచారము చేయుచుండగా (మత్తయి 16:24), నేడు చాలా సమాజాలు – తమకు వచ్చినట్లు జీవించుటను ఆచరిస్తున్నాయి. ఉదాహరణకు 1946 మంది 1965కు మధ్య కాలములో USలో జన్మించినవారు. "నా తరముగా" ("నా" అనే తరము)గా పిలువబడేవారు. వారు ఎక్కువగా "నా" అనే స్వయం సంబంధమైన విషయాలచే ఎక్కువగా ఆసక్తి చూపేవారు. ఆత్మ వ్యామోహం – అనగా ఒకడు తనను తాను బహుశ ప్రేమించుకొనుట, లేదా తన స్వరూపాన్ని ప్రేమించుటయనేది – మూర్ఖత్వము. విశ్వంలో వ్యక్తికి "నేను" అనేదే కేంద్రమని సూచించు స్వయం – నిశ్చయార్ధకత, మరియు స్వయం–సంపూర్ణులు అనువాటి పై క్రొత్త ఆసక్తి నెలకొల్పబడుట. నేడు లోకములో గమనించవచ్చు. ఈ తరము ఇలా పెద్దదగుచుండగా, వీరి తరువాతి వచ్చిన తరములు "నేను," "నా యిష్టం" అనేవాటిపై తక్కువ ఆసక్తిని కలిగియుండి తమ గురించి తాము ఎక్కువగా ఆలోచించుటను తగ్గించిరి.

ఆశానిగ్రహమనేది లోటుగా ఉందని మాత్రమే అవసరమగుటలేదు కానీ. క్రైస్తవులు ఆశానిగ్రహము కలిగియుండమని ఆజ్ఞాపించబడ్డారు కాబట్టి ఆశానిగ్రహిమనేది అవసరము. పేతురు పూర్ణ జాగ్రత, విశ్వాసము, సద్గుణము, జ్ఞానములు అదే విధముగా క్రైస్తవులు తమ విశ్వాసానికి బలపరచవలసిన ఇతర గుణములతో పాటు ఆశానిగ్రహమును కూడా చేర్చారు (2 పేతురు 1:5–7). పౌలు ఫెలిక్సుకు సువార్తను ప్రకటించేటప్పుడు ఆశానిగ్రహము యొక్క అవసరము తెలియచేసాడు (అపొస్తలుల కార్యములు 24:25). సంఘ పెద్దలు సంఘమునకు మాదిరిగా ఉంటు ఆశానిగ్రహమును కలిగియుండవలసినవారైయున్నారు (తీతు 1:8). పౌలు తన కాలములోని పందెములో పరుగెత్తువారిచే తప్పనిసరిగా సాధన చేయబడు

ఆశానిగ్రహమును క్రైస్తవులకు మాదిరిగా ఎత్తిచూపుచూ, ఆశానిగ్రహము యొక్క అవసరాన్ని ఎత్తి చూపాడు (1 కొరింథీయులకు 9:24, 25). ఆ విధముగా పౌలు ఆశానిగ్రహమునకు తనను మాదిరిగా చూపుచు "గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనైపోదునేమో అని నా శరీరమును నలుగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను" అని చెప్పాడు (1 కొరింథీయులకు 9:27).

క్రైస్తవులముగా మనము లోకములో ఉన్నవారికంటే భిన్నముగా ఉండవలసినవారమై యున్నాము. వాస్తవానికి మనలను మనము నిర్లక్ష్య పరచుకోము కాగా మత్తయి 22:39 ప్రకారము – మనలను మనము ప్రేమించుకొనవలెను – అయినను లోకములో "నేను" అనేది అంత ప్రాముఖ్యమైనది కాదని తెలుసు. నేను అనేది ఎల్లప్పుడు సఫలమైనది, స్థిరమైనది, అనుభవింపదగినది కాదు. కొన్నిసార్లు నేను నాది అనే స్వార్థచింతను తిరస్కరించాలి; ఎల్లప్పుడు "నేను, నా" అనే స్వార్థ చింతను నియంత్రించాలి.

అదేవిధముగా, ఆత్మ నివసించు గృహములో ఆశానిగ్రహమనేది చాలా స్పష్టముగా కనబడు గుణలక్షణము కాబట్టి క్రైస్తవ గృహమనేది తక్కిన గృహాలకంటే భిన్నమైనది. ఆశానిగ్రహము గృహమునెట్లు ప్రభావితము చేయునో నేర్చుకొనుటకు ఆశానిగ్రహమును ఆచరించుచున్న గృహమును మరియు ఆశానిగ్రహమును ఆచరించని గృహములను గూర్చి ఆలోచించుదాము.

## ఆశానిగ్రహమును అనుసరించుట

### ఆశానిగ్రహమును కలిగియుండని గృహము

ఏ గృహములోనైతే ఆశానిగ్రహము ఉండదో ఆ కుటుంబము యొక్క ఆర్థిక లావాదేవీలు లేదా ఆర్థిక విషయాలు చాలా చిందరమంతరగా ఉండును. ఆ కుటుంబములోని సభ్యులు తిరిగి ఎలా చెల్లించాలో అనే ఆలోచన లేకుండా అనేక వస్తువులు కొంటారు. వారు అప్పులు తీసుకొని తిరిగి చెల్లించలేక పోవచ్చు. వారు చెల్లించవలసిన అప్పుల వాయిదాలు గడువుదాటి పోయి వారికి భారముగా ఉండవచ్చు. వారు భవిష్యత్తును గూర్చి ఆలోచించుచు మరియు డబ్బును ఆదా చేయలేరు.

వారి జీవితాలు అస్తవ్యవస్థముగా ఉండును. వారు ఒక కాలపట్టికను అనుసరించరు కాబట్టి వారు తరుచూ విసిగి ఆలస్యముగా వెళ్ళటము లేదా కొన్ని విషయాలను లేదా ఎవరినైనా కలవాలి అన్న విషయాలను మరచి పోతుంటారు. బహుశ వారు ఉదయమునే నిద్రలేవవలసిన అవసరమున్ననూ చాలా ఆలస్యముగా పడుకుంటుంటారు. బైబిల్ చదువుకొనడానికి, ప్రార్థన చేయడానికి, కుటుంబముతో దేవునిని ఆరాధించడానికి కావలసిన సమయాన్ని క్రమములేని జీవన శైలిగల కుటుంబం కలిగియుండదు.

అటువంటి కుటుంబమును కలిగిన గృహము కూడ నిజముగా అస్థవ్యస్థముగా ఉండును. వారు కాలపట్టికను లేదా కాలాన్ని వారివారి పనులకు విభజించలేదు కాబట్టి వారు తమ గృహమును శుభ్రపరచుకొనే సమయమును కూడా కలిగియుండరు. ఈ కారణముచే సహజముగానే ఇల్లు చిందరవందరగా ఉండును, అదేవిధముగా అవసరమున్న వస్తువులు సమయానికి దొరకవు.

ఇంకొక విషయమేమంటే, గృహములోని కుటుంబ సభ్యులు ఎటువంటి ఆట ంకములేకుండా శరీరేచ్ఛలకు అప్పగించబడుదురనే వాస్తవము చాలా స్పష్టముగా కనబడును. ఎక్కడ అన్నము కనబడితే దాన్ని తింటారు, వారు అధికముగా తినకూడదని తెలిసినప్పటికి ఎలాగైనా వారు దానిని తినేస్తారు. వారు ఆనందించాడానికి అక్కడేమైనా "వినోదముంటే" తరువాత రోజు వారు ఎక్కడ ఎంత చెల్లించాలన్న విషయమును గూర్చి కూడా ఆలోచించకుండా "ఆ వినోదాన్ని" ఆనందించడానికి నిశ్చయించుకుంటారు, వారి సొంత నిర్ణయమువలన వచ్చు పర్యవసనాలను గూర్చి కొద్దిగా కూడ ఆలోచించకుండ ఎటువంటి పానియాలను త్రాగటానికైన మరియు జూదము ఆడటానికి, మత్తు పదార్థాలను వాడటానికి, అక్రమమైన లైంగిక కార్యకలాపాలలో పాల్గొనటానికైన శోధనకు లొంగిపోవుదురు.

ఆశానిగ్రహము లేకుండుటవలన వచ్చు పర్యవసనాలు అన్ని సమయాలలో సమానముగా లేదా ఒక రీతిగా నష్టపరచకపోవచ్చునేమో! చిందరవందరగా ఇంటిని కలిగియుండము తప్పు లేదా పాపము కాదుకానీ వ్యభిచారము చేయడానికి శోధించబడుటయే పాపము. ఆశానిగ్రహము లేని గృహము ఎవరి యొక్క ప్రయాణికులవలనైనా నీకే విజయవంతము లేదా ఫలవంతము కాదనేది చాలా స్పష్టమైన విషయం. అది ఖచ్చితముగా దేవుని మహిమపరచు మరియు దేవునిని మహిమపరచు గృహముగా ఉండనేరదు.

**ఆశానిగ్రహమును కలిగియున్న గృహము**

దీనికి వ్యతిరేకముగా, ఆశానిగ్రహమును ఉత్పత్తిచేయు ఒక గృహమును చిత్రీకరించుదాము.

*కుటుంబములోని సభ్యులు. వారి యొక్క ఆర్థిక వనరులను జాగ్రత్తగా మరియు తెలివిగా వాడుకొందురు.* వారు అవసరము లేకుండా అప్పులు తీసుకోవటమును మరియు వారు కలిగియున్నదానికంటే ఎక్కువగా ఖర్చుచేయుటను నిషేధిస్తారు. విచ్చలవిడిగా ఖర్చుపెట్టుట, వారికి కనపడినది ప్రతిదీ కొనుట, ఖాతా లేదా అప్పు చేసికొనుట తరువాత అప్పులను తీర్చలేకపోవుటకు బదులు ఆశానిగ్రహము కలిగిన కుటుంబము డబ్బు సంపాదించుటలోను మరియు ఆ డబ్బును ఖర్చు పెట్టు విషయంలోను బైబిల్ యొక్క నియమావళిని అనుసరిస్తుంది. వారు డబ్బును ప్రేమించరు, లేదా ధనవంతులవ్వాలని ఆశ కలిగియున్నవారు కారు (1 తిమోతి 6:9, 10), కానీ వారు తమ సొంత చేతులతో నిజాయితీగా సంపాదించుకొని, అవసరములో ఉన్న ఇతరులకు సహాయపడగలరు (ఎఫెసీయులకు 4:28). వారు, వారు సంపాధించిన దానిలో నుండి స్వేచ్ఛగా, వర్ధిల్లినకొలది, తమ హృదయములో నిశ్చయించుకున్న కొలది దాతృత్వమును ఇచ్చెదరు (1 కొరింథీయులకు 16:1, 2; 2 కొరింథీయులకు 9:7). ఇవన్ని చేయుటకు వారు తాము ఖర్చుచేసే విధానాన్ని కూడ నియంత్రించుకొని, తొందరపడి అవి ఇవి కొనుటను మానుకొని! వారి రాబడిని స్థిరముగా ఉంచుకొనుచూ భవిష్యత్తుకొరకు ప్రణాళిక వేసుకొందురు.

*వారు కలిగియున్న దానికంతటికి దేవుడే యజమాని మరియు వారు కేవలము వారికి అప్పజెప్పబడినదానికి నిర్వాహకులు కాబట్టి, ఆ కుటుంబము భౌతిక వనరులను పాడుచేయుట మానుకొనును.* ఆ కుటుంబము కొన్ని వనరులను తిరిగి వినియోగములోనికి తెచ్చును – అవి ప్రకృతికి మించినవి కాదు కానీ, వారు కలిగియున్నదంతయు కూడ దేవునికే చెందునని

అలా చేతురు. నూతన విధానాలు లేదా ప్యాషన్‌ను బట్టి పాతవాటి స్థానములో క్రొత్తవి కావాలనే శోధననుండి తమ్ముడు తాము తప్పించుకొందురు. ప్రపంచములో ఏది ప్యాషన్ అనే ప్రాపంచిక దృష్టిచే వారు నియంత్రించబడరు కానీ దేవుడు వారి ఆధీనములో ఉంచినవాటిని ఎంత మేలుకరముగా ఉపయోగించుకొనుచున్నాము అనే దృష్టిలోనే నిగ్రహించబడుదురు.

*ఆశానిగ్రహము కలిగిన కుటుంబము సమయమును సద్వినియోగము చేసుకొనును.* మనకున్న వనరులలో సమయమనేది దాదాపు చాలా విలువైనది. మనము ఒకవేళ డబ్బును కోల్పోయామనుకోండి, మనము తిరిగి చాలా డబ్బును, సంపాదించవచ్చు. ఒక కారు పాడైన అది తిరిగి బాగుచేయబడును లేదా దాని స్థానములో ఇంకొకటి కొనుక్కొనవచ్చు. ఏది ఏమైనప్పటికి మనము మన సమయాన్ని అనవసరమైన, విలువలేని పనులలో దుబారాగా వెచ్చించినట్టయితే మనము కోల్పోయిన కాలమును తిరిగి ఎన్నటికి పొందలేము. ఆశానిగ్రహము కలిగిన క్రైస్తవులు తమ సమయమును "సద్వినియోగము" చేసుకొందురు (ఎఫెసీయులకు 5:16), విలువైన సమయమును "సద్వినియోగము" చేసుకొనుటలో అనేక ప్రజలకు చెందిన అనేక విషయాలు ఉండి ఉండవచ్చు. కొందరికి, ఆటలు ఆడుట కొంత సమయమైయుండి యుండవచ్చు, మరికొందరికి T.V. చూడటం తక్కువ సమయమైయుండవచ్చు. కానీ ప్రతి క్రైస్తవుడు తమ సమయ పట్టికలో (ఎ) సంఘముకు ప్రతిసారి హాజరగుట, (బి) ప్రతి రోజు బైబిల్ చదివి ప్రార్థించుటకు, (సి) ఇతరులకు మేలు చేయుటకు, మరియు (డి) కుటుంబానికి కావలసినవాటిని నెరవేర్చుటకు తప్పక సమయమును కేటాయించాలి. ఆశానిగ్రహమును వ్యక్తపరచు కుటుంబములో కుటుంబ సభ్యులు సమయానుసారంగా జీవిస్తూ తమ సమయమును తెలివిగా వినియోగించుకొందురు.

*ప్రతి కుటుంబ సభ్యుడు ఆమె లేదా ఆతని యొక్క శరీరమును గూర్చి జాగ్రత్త వహించుదురు.* క్రైస్తవులుగా, మనము మన స్వీయ దేహముపట్ల జాగ్రత్త కలిగియుండుట, సాధ్యమైనంతవరకు ఆరోగ్యముగా ఉండుట, మన ఆర్థిక వనరులను తెలివిగా ఉపయోగించుట అనే విషయములో వలె మన ఆరోగ్యమును అదుపులో ఉంచుకొనుట మన బాధ్యత. అనగా మన శరీరాలు దేవునికి సొంతము చేయబడ్డాయి (1 కొరింథీయులకు 6:19, 20). మనలను దేవుడు తన సొత్తుగా సొంతము చేసుకొన్నవాటికి మంచి నమ్మకమైన నిర్వాహకులముగా ఉండే బాధ్యతను కలిగియున్నాము. కాబట్టి, అధికముగా తింటూ, మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ, మత్తు పానియాలు త్రాగుతూ, లేదా పొగత్రాగుచు మన దేహాలను దుర్వినియోగ పరచు అధికారము మనకు లేదు. ఇంకా మన ఆరోగ్యము పై ఆధారపడియున్నంతవరకు, మనలను మనము ఆరోగ్యముగా ఉంచుకొనుట మనము చేయవలసినదంతా చేయవలెను. కాబట్టి ఆశానిగ్రహమను లక్షణము కలిగిన క్రైస్తవుడు అతని లేదా ఆమె యొక్క దేహముపట్ల శ్రద్ధవహించును.

*కుటుంబ సభ్యులు శోధనను నిరోధించుదురు.* క్రైస్తవులు పాపము చేయుటకు గల ప్రధాన కారణాలలో ఒకటి, మనము చేయు క్రియల యొక్క పర్యవసానాలను లేదా ఫలితాలను ముందుగా ఆలోచించకపోవుట. బహుశ ఉదాహరణకు, ఒక యువకుని నోటి నుండి తనకు తెలియకుండానే దూషించు మాట జారవచ్చు, ఒక స్త్రీ తన మాటల యొక్క పర్యవసనాన్ని ఆలోచించుటకు ఒక క్షణము కూడా ఆగకుండానే ఎవరినైనా మాటలతో గాయపరచవచ్చు. ఈ ఆధునిక ప్రపంచములో ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు కోరుకొనే

లైంగిక దుర్నీతి వలన దోషులవవచ్చు. ఆశానిగ్రహము అనే అంశము మనము ఎల్లప్పుడు కూడా మన క్రియల విషయంలో నిగ్రహము కలిగియుండాలని సూచించుచున్నది, అంతేకాక ఈ అంశము మనము మాట్లాడుటను ముందు కానీ, వ్యవహరించుటకు ముందు కానీ లేదా ఏదైనా పనిలో చేరేముందుగానీ తప్పక ఆలోచించాలని తిరిగి మరొకసారి సూచించుచున్నది. క్రైస్తవులు తమ లైంగిక కోర్కెలను నియంత్రించుకోవాలని పౌలు సూచించుచున్నాడు. ఆయన 1 థెస్సలొనీకయులకు 4:3-5లో యిలా వ్రాసాడు,

> మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.

చాలా స్పష్టముగా చూసినట్టయితే - ఎవరుకూడా - ఏ గృహము కూడా ఖచ్చితముగా మనము మాట్లాడుచున్న ఈ అంశాలన్నింటిలో ఆశానిగ్రహమును సంపూర్ణముగా ప్రయోగించలేరు, లేదా ఆచరించలేరు. అయినప్పటికి క్రైస్తవులు లోకములో ఉన్నవారికంటే మరిమేలైన ఆశానిగ్రహము కలిగిన జీవితమును సాగించుచున్నారు. ఆత్మ ఫలములను ఫలియుంచుచున్న ప్రజలతో నిండియున్న గృహము. ఇతరులకంటే కూడ గొప్పదైన ఆశానిగ్రహమును వ్యక్తపరచును.

**ఆశానిగ్రహము యొక్క ప్రతిఫలము (బహుమానం)**

ఏ గృహమైతే ఆశానిగ్రహమును ఉత్పన్నము చేయునో అది దీవించబడిన గృహము. ఆశానిగ్రహము అవ్యవస్థమైన స్థితినుండి క్రమమైన స్థితిని తీసుకొనివచ్చును. బిల్లులు అన్ని చెల్లించబడతాయి, మొండికరమైన అప్పులులేకుండా ఆ కుటుంబము సుఖముగా, నెమ్మదిగా జీవించడానికి కావలసినంత కలిగియుండును. కుటుంబ సభ్యులు తాము కలిగియున్న దానితో సంతృప్తిపడుట నేర్చుకొందురు (హెబ్రీయులకు 13:5) మరియు లోకముచే ఏర్పాటు చేయబడిన కృత్రిమమైన ప్రమాణాల వరకు జీవించాలని వారు ఎన్నడు అనుకొనరు. సమయమును తెలివిగా ఉపయోగించుదురు, అందునుబట్టి ఈ ప్రపంచములో సమాధానం మరియు నెమ్మదికరమైన భావనను కలిగియుందురు.

అన్నిటికంటే పైగా, దేవుడు మరియు ఆయన పని ఆ కుటుంబము యొక్క కాలపట్టికలో ప్రధానమైనవి లేదా కేంద్రబిందువువంటివి. ఫలితముగా కుటుంబ సభ్యులు శరీర విషయములలో వచ్చు శోధనను తిరస్కరించుదురు. క్రీస్తు యొక్క పనిని ముందుకు తీసుకు వెళ్ళటానికి వారు చేయవలసినదంతా చేస్తారు. అటువంటి గృహము - అనగా ఎక్కడైతే ఆశానిగ్రహమనే ఫలము ఫలియించునో - అది ఫలించుచూ, విజయవంతమైనదిగా ఉండును. అది చాలా కాలము నిలుచును, కుటుంబ సభ్యులు సంతోషమును, సంపూర్ణతను కనుగొందురు; మరియు ఆ గృహమునుండి క్రీస్తు వెలుగు లోకములోనికి ప్రకాశించును.

**ముగింపు: ఆశానిగ్రహమునకు మూలము**

ఎవరు లేదా ఏది మిమ్ములను నియంత్రించుచున్నది? మీ కోరికలు శరీరాశ, మరియు ఆశలు మరియు ఆగ్రహము మరియు మీ భారాలు మిమ్ములను నియంత్రించుచున్నవా?

పాపము మిమ్ములను తన పట్టులో లేదా చెరలో ఉంచుకొనియున్నదా? సాతాను లేదా దయ్యము తాను మీ మార్గములో ఉంచిన శోధన మిమ్ములను నియంత్రించుచున్నదా లేదా మిమ్ములను మీరు నియంత్రించుకొనుచున్నారా? ఆశానిగ్రహము, స్వయం ఉపేక్షణలు ఒక వ్యక్తి క్రైస్తవుడగుటకు సూచికలు, మరియు అటువంటి గృహము నిజముగా ఒక క్రైస్తవ గృహమగును.

ఏది ఏమైనప్పటికి, ఒక విధముగా చూస్తే, ఆశానిగ్రహము అనేది క్రైస్తవ జీవితము యొక్క ప్రాథమిక లక్ష్యము కాదుకానీ, క్రీస్తుచే నియంత్రించబడుటయే ప్రాథమికమైనది. మనము పౌలుతో కూడా “ఇకను జీవించువాడు నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు” (గలతీయులకు 2:20బి) అని పలుకులాగున క్రీస్తుచే నియంత్రించ బడుటయే మన లక్ష్యము. ఇంకా, దేవునిని సంతోషపరచునట్లుగా మనలను మనము చాలినంతగా నియంత్రించుకొనలేము; అలాగు చేయునట్లుగా మనలో శక్తి లేదు. కేవలము ఆత్మ మన జీవితములో ఫలమును ఫలియించినప్పుడు మాత్రమే దేవుడు కోరిన ఆ విధమైన ఆశానిగ్రహమును ఆచరించగలము. మనలను మనము క్రీస్తునకు అప్పగించుకొనునంతవరకు పరిశుద్ధాత్ముడు తన ఫలమును ఫలియించడు.

మీరు ఆశానిగ్రహము కలిగియుండాలంటే, మొదట మీరు క్రీస్తుచే నియంత్రించబడాలి లేదా నిగ్రహించబడాలి. ఆయనే మన ఆశానిగ్రహమునకైన నిజమైన ఆధారము, మరియు మూలము క్రీస్తే. ఆశానిగ్రహము యొక్క గురి క్రీస్తే. ప్రారంభము, ఆశానిగ్రహమును ఆచరించుటకు కావలసిన శక్తి, మరియు ఆశానిగ్రహము యొక్క స్వార్థంపై, పాపంపై, సాతానుపై విజయాన్ని సాధించాలనుకొంటే నీవు క్రీస్తుకు సమర్పించుకోవాలి!

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 620. ఆధునిక తర్జుమాలు “ఆశానిగ్రహము” అని వాడాయి (NKJV; NRSV; NIV; NAB). [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 274.